www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
సోమవారం 5 మే 2025
సంపుటి :06 సంచిక : 335 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని కన్నుమూత


*ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో అనారోగ్యంతో తుది శ్వాస*



**హైదరాబాద్ వెలుతురు మే 04:**
తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ మాటూరి గిరిజా ప్రియదర్శిని (61) ఆదివారం ఉదయం

5 లో..

*తెలంగాణ భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి నాంది పలికిన భూభారతి చట్టాన్ని దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి (రేపటి నుంచి) 20వ తేదీవరకు రాష్ట్రంలోని జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆదివారం విడుదల చేసిన ప్రకటన లో వెల్లడించారు.*






# భూభారతి రైతులకు రక్షణ కవచం

- రేపటి నుంచి (5వ తేదీ) 28 మండలాల్లో భూభారతి
- రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తుల స్వీకరణకు ముమ్మర ఏర్పాట్లు
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ వెలుతురు మే 04:**
ప్రజాకోణంలో తీసుకువచ్చిన ఈ భూభారతి చట్టంపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతోపాటు. ఆయా మండలాల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిష్కరించడమే ఈ రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి కలెక్టర్ రెవెన్యూ సదస్సులకు హాజరై అక్కడ రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యే భాషలో వివరించి పరిష్కారం చూపాలని చెప్పారు. రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో అధ్యయనంతో తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలని కలెక్టర్లకు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ సమాజంలో భూమి కీలకమైన అంశం, గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రంలో ప్రతి గ్రామంలో వందల కుటుంబాలు భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఒక కుట్రపూరితంగా, దురుద్దేశ్యంతో తీసుకొచ్చిన ధరణితో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ధరణితో ప్రజల జీవితాలను ఆగమాగం చేసింది. ఎన్నో రైతు కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయి. గత ప్రభుత్వ పెద్దలే ధరణి దందాలకు అండదండలుగా నిలిచారు. ప్రజల ఆలోచనలకు భిన్నంగా గత పదేండ్లలో రాష్ట్రంలో భూ హక్కుల విధ్వంసం జరిగింది. రైతులకు రెవెన్యూ సేవలు దుర్భరంగా మారాయి. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సలహాలు, సూచనలు, ఆలోచనలకు అనుగుణంగా రైతు కళ్లల్లో ఆనందం చూడాలనే సంకల్పంతో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం. చట్టాన్ని తీసుకురావడం ఒక ఎత్తు కాగా

2 లో..

# ములుగు ప్రజల దశాబ్దాల కల నెరవేర్చాం

- గ్రామ గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించాం.
- హైటెక్ తరహాలో ఆరు నెలలో బస్టాండ్ ఏర్పాటు చేయడానికి చర్యలు.
- ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా పాలన కొనసాగింపు
- రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ములుగు జిల్లా కేంద్రంలో 4.80 కోట్లతో నూతన ఆర్టీసీ బస్ స్టేషన్ కి శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క..




**ములుగు జిల్లా వెలుతురు మే 04:**
ములుగు జిల్లా ప్రజల దశాబ్దాల కళ జిల్లా కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటుతో నెరవేర్చబోతున్నామని, హైటెక్ తరహాలో నూతన బస్టాండ్ ను ఆరు నెలల లోపు పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలన్నింటికీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు.
ఆదివారం జిల్లా కేంద్రంలో , రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో కలిసి నాలుగు కోట్ల 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్

2 లో..

# గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణకు చేసిన అన్యాయం స్పష్టంగా కనిపిస్తోంది

- మిర్యాలగూడలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష
- ఎస్సెల్బీసీ ప్రాజెక్టు పూర్తి, కందమల్ల పునఃప్రారంభంపై హామీ
- గత ప్రభుత్వం కాళేశ్వరంపైనే దృష్టి పెట్టిందన్న ఉత్తమ్
- దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులను విస్మరించారని విమర్శ

2 లో..



# మావోయిస్టులతో మాటల్లేవు.. మాట్లాడుకోవడాల్లేవ్..

- చర్చల ప్రసక్తే లేదు తుపాకీ వీడాల్సిందే
- నక్సల్స్ లొంగిపోవాల్సిందే వైఖరి మార్చుకోవాల్సిందే
- మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్ పాలకులు
- తుపాకీతో కాల్చి చంపుతుంటే సామాజిక కోణంతో ఎట్లా చూడాలి
- రేవంత్ రెడ్డి సర్కార్ కు మావోయిస్టులపై నిషేధం ఎత్తివేసే దమ్ముందా?
- కాంగ్రెస్, బీజేపీ, టీడీపీసహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్
- కరీంనగర్ లోని కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- కొత్తపల్లిలో బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

గిరిజనులను కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులు

కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం

కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం

కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణను పొంతనే ఉండదు

**మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్. నిషేధిత సంస్థతో చర్చల ప్రసక్తే లేదు... వాళ్లు తుపాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిందే. వాళ్ల ప్రవర్తన మార్చుకోవాల్సిందే అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మావోయిస్టు సమస్యను సామాజిక కోణంతో చూడాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆపరేషన్ కగార్ ను ఆపాలంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. 'తుపాకులు చేతపట్టి అమాయక ప్రజలను, గిరిజనులను కాల్చి చంపడాన్ని సామాజిక కోణంతో చూడాలనడం ఏం పద్ధతి. బాంబులు (క్లైమోర్ మైన్స్) అమర్చి పోలీసులను తునాతునలు చేసి చంపుతుంటే సామాజిక కోణంతో చూడాలా? అసలు మావోయిస్టులపై నిషేధం విధించిందే కాంగ్రెస్ పాలకులు కదా? ఇప్పుడు సామాజిక కోణం, చర్చలంటూ సన్నాయి నొక్కులు నొక్కడమేంది? ఎంతో మంది ప్రజలను, గిరిజనులను, పోలీసులను కాల్చి చంపినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మావోయిస్టులపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? అని సవాల్ విసిరారు.**





**కరీంనగర్ వెలుతురు మే 04:**
కరీంనగర్ లోని కొత్తపల్లిలో ఆదివారం రోజున ఉదయం హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే.... ఆపరేషన్ కగార్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు విడ్డూరం. నక్సల్స్ సమస్యను సామాజిక కోణంతో చూస్తున్నామని చెప్పడమేంది? ఇదెక్కడి పద్ధతి? మావోయిస్టుల చేతిలో తుపాకులున్నాయి. గిరిజనులను, అమాయకులను కాల్చి చంపుతున్నారు. బాంబులు పెట్టి పోలీసులను చంపుతున్నారు. ఇంత జరుగుతుంటే సామాజిక కోణంతో చూడాలని చెప్పడమేంది? కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలే కదా మావోయిస్టులను నిషేధించింది. కానీ ఇప్పుడు మళ్లీ ఆ కాంగ్రెస్ నాయకులే నక్సల్స్ తో చర్చలు జరపాలని చెప్పడం వాళ్ల ద్వంద్వ నీతికి నిదర్శనం కాదా?
"అసలు ఇక్కడ మావోయిస్టులపై నిషేధం ఉంది కదా? నిషేధం విధించింది ఇక్కడి పాలకులే కదా. మరి మావోయిస్టులపై నిషేదం తొలగించే దమ్ము రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా?

2 లో..

# పరీక్షలు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి వచ్చింది

- పరీక్షల ఆలస్యంపై హరీశ్‌రావు ఆవేదన
- పరీక్షల జాప్యంతో విద్యార్థులకు అర్హత నష్టం జరుగుతోందని ఆందోళన
- ప్రభుత్వ వైఖరి విద్యార్థులకు శాపంగా మారిందని విమర్శ



**హైదరాబాద్ వెలుతురు మే 04:**
రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా

2 లో..

# మీరు కోరుకున్నది జరుగుతుంది : రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భరోసా

- ప్రజలు కోరుకునేది ప్రధాని మోదీ నాయకత్వంలో జరుగుతుంది: రాజ్‌నాథ్ సింగ్
- భారత్‌పై దుష్ట దృష్టి సారించేవారికి గట్టిగా బుద్ధి చెప్పడం తన బాధ్యత అని వెల్లడి
- సరిహద్దు రక్షణకు సైన్యంతో కలిసి పనిచేస్తానని స్పష్టీకరణ
- పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో రక్షణ మంత్రి కీలక వ్యాఖ్యలు
- దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే స్పందన ఉంటుందని పరోక్ష సూచన



**హైదరాబాద్ వెలుతురు మే 04:**
పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం మెజారిటీ ప్రజలు పాకిస్థాన్ పై ప్రతీకారం కోరుకుంటున్న తరుణంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలు ఏది ఆకాంక్షిస్తున్నారో అది ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కచ్చితంగా జరుగుతుందని రాజ్‌నాథ్ సింగ్ భరోసా ఇచ్చారు.
భారత్ వైపు వక్ర దృష్టి సారించే వారికి సైన్యంతో కలిసి గట్టిగా బుద్ధి

2 లో..



పోచంపల్లి మండల కేంద్రంలో శ్రీ బాలాజీ ఫంక్షన్ హాల్ లో సర్పంచ్ ల సంఘం జేపీసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ గారి కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లి వెలుతురు మే 04:

## గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణకు చేసిన అన్యాయం స్పష్టంగా కనిపిస్తోంది

నల్గొండ వెలుతురు మే 04:

ఎస్సెల్బీసీ (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ) సొరంగ మార్గం ప్రాజెక్టును ఎలాగైనా పూర్తి చేస్తామని, నిలిచిపోయిన కందమల్ల ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మిర్యాలగూడలో ఆయన ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే అధికంగా దృష్టి సారించిందని, దీనివల్ల దక్షిణ తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఎస్సెల్బీసీ, దేవాదుల వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గత పాలకులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా, పాలమూరు–రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టుల విషయంలోనూ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి రంగం కోసం ప్రత్యేకంగా రూ.23 వేల కోట్ల రూపాయలను కేటాయించినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ నిధులతో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణలోని ఇతర జిల్లాల సాగునీటి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

## పరీక్షలు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి వచ్చింది

వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ వైఖరి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షలు జరపాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని వేడుకునే దుస్థితి వచ్చిందని ఆవేదన వెలిబుచ్చారు.దపరీక్షలు సకాలంలో జరగకపోవడం వల్ల చివరి సంవత్సరం చదువుతున్న డిగ్రీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. పీజీసెట్, లాసెట్ వంటి ప్రవేశ పరీక్షలతో పాటు ఇతర పోటీ పరీక్షలు రాసేందుకు వారు అర్హత కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఇంత కీలకమైన విషయంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పరీక్షలను సకాలంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలలకు ప్రభుత్వం సుమారు రూ.800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉందని హరీశ్‌రావు ఆరోపించారు. నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. సరైన సమయంలో డిగ్రీ పరీక్షలు నిర్వహించాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని అభ్యర్థించాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడిందని, ఇది ప్రభుత్వ పాలనా వైఫల్యానికి స్పష్టమైన నిదర్శనమని ఆయన మండిపడ్డారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## మీరు కోరుకున్నది జరుగుతుంది : రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భరోసా

చెప్పడం తన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. “రక్షణ మంత్రిగా, మన సైనికులతో కలిసి పనిచేస్తూ దేశ సరిహద్దులను కాపాడటం నా బాధ్యత. అలాగే, మన దేశం వైపు దుష్ట ఆలోచనలతో చూసే వారికి సాయుధ బలగాలతో కలిసి తగిన జవాబివ్వడం కూడా నా బాధ్యతే” అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పనితీరు, ఆయన దృఢ సంకల్పం, నిర్ణయాలు తీసుకునే విధానం ప్రజలందరికీ సుపరిచితమేనని, ప్రజల మనోభావాలకు అనుగుణంగానే చర్యలు ఉంటాయని ఆయన పరోక్షంగా సూచించారు. పహల్గామ్ దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు సరిహద్దు ఆవలి నుంచి సంబంధాలున్నాయని భారత్ ఇప్పటికే ఆరోపించింది. ఈ నేపథ్యంలో పాకిస్థానీయులకు వీసాలు నిలిపివేయడం, సింధు జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం వంటి చర్యలను భారత్ చేపట్టింది. గత కొద్ది రోజులుగా నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ దళాలు అనేకసార్లు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించగా, భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. ప్రస్తుత పరిస్థితుల్లో రక్షణ మంత్రి చేసిన వ్యాఖ్యలు, భవిష్యత్తులో భారత్ వైఖరి ఎలా ఉండబోతుందనే దానికి సంకేతంగా నిలుస్తున్నాయి.

## తండ్రికి తలకోరిమి పెట్టిన కూతురు రాములమ్మ

- పేదరికం వలన విధికి తలవంచిన కునూరు యాదయ్య గౌడ్

రామన్నపేట వెలుతురు న్యూస్ మే 4



మండలం సిరిపురం గ్రామంలో కూనూరు యాదయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా,తన యొక్క పేదరికాన్ని గుర్తుకు చేసుకుంటూ, గ్రామ ప్రజలు ఆయన భౌతికకాయం వద్ద కన్నీరు, మున్నీరు అయినారు. యాదయ్యకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె రాములమ్మ, తండ్రికి తలకోరిమీ పెట్టినది. అసలే పేదరికం ఆ పైన అనారోగ్యం ఆ తండ్రిని బ్రతికించుకోవాలని, తన ఇద్దరు కుమార్తెలు ఎన్నో ప్రయత్నాలు చేసినా,వారి యొక్క పేదరికం వలన ఆ కుటుంబ సభ్యులు విధిరాత నుంచి యాదయ్య గౌడ్ ను కాపాడుకోలేకపోయారు. ఆ కూతుర్లు ఆయన యొక్క కూతుర్ల బాధను చూసి, గ్రామ ప్రజలు కన్నీరు పెట్టుకున్నారు.ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని, గ్రామ ప్రజలు తెలిపినారు.

# భూభారతి రైతులకు రక్షణ కవచం

దానిని అమలు చేయడం మరో ఎత్తు. ప్రజలు , ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరి సహకారంతో విజయవంతంగా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో భూ సమస్యపై కోర్టుకెళ్లడం తప్ప మరో మార్గం ఉండేదికాదు. ఇందిరమ్మ ప్రభుత్వంలో అధికార యంత్రాంగం రైతుల దగ్గరకు వచ్చి వారి సమస్యను పరిష్కరిస్తుందన్నారు.

భూ భారతి అమలవుతున్న 28 మండలాల వివరాలు

ఆదిలాబాద్ – భరోజ్
భద్రాద్రి కొత్తగూడెం – సుజాతనగర్
హనుమకొండ – నడికుడ
జగిత్యాల – బుగ్గారం
జనగాం – ఘన్‌పూర్
జయశంకర్ భూపాలపల్లి – రేగొండ
జోగులాంబ గద్వాల్ – ఇటిక్యాల్
కరీంనగర్ – సైదాపూర్
కొమరంభీం ఆసిఫాబాద్ – పెంచికల్‌పేట్
మహబూబాబాద్ – దంతాలపల్లె
మహబూబ్ నగర్ – మూసాపేట్
మంచిర్యాల – భీమారం
మెదక్ – చిల్పిచెడ్
మేడ్చల్ మల్కాజిగిరి – కీసర
నాగర్‌కర్నూల్ – పెంట్లవల్లి
నల్గొండ – నక్రేకల్
నిర్మల్ – కుంతాల
నిజామాబాద్ – మెండోరా
పెద్దపల్లి – ఎలిగేడ్
రాజన్న సిరిసిల్ల – రుద్రంగి
రంగారెడ్డి – కుందుర్గ్
సంగారెడ్డి – కొండాపూర్
సిద్దిపేట – అక్కన్నపేట
సూర్యాపేట – గరిడేపల్లె
వికారాబాద్ – ధరూర్
వనపర్తి – గోపాలపేట
వరంగల్ – వర్ధన్నపేట్
యాదాద్రి భువనగిరి – ఆత్మకూర్

# ములుగు ప్రజల దశాబ్దాల కల నెరవేర్చాం

శంకుస్థాపన చేశారు.

జిల్లాకు చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కు మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఘనంగా స్వాగతం పలికారు.

అనంతరం గట్టమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులు భారీ ర్యాలీగా జిల్లా కేంద్రానికి చేరుకోగా అభిమానులు గజమాలతో స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా పాలన ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని, తాము ఇచ్చిన హామీలను కాకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ 1989 లో నిర్మించగా ప్రస్తుతం బస్టాండ్ పరిస్థితి బాగాలేదని సోదరీమణి సీతక్క తెలుపగానే నూతన బస్టాండ్ నిర్మాణానికి నిధులు కేటాయించామని, మంగపేట మండలంలో 50 లక్షల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు పూర్తి అవుతున్నాయని అన్నారు. రానున్న రోజులలో మంగపేట మండల కేంద్రంలోని నూతన బస్టాండును ప్రారంభించడమే కాకుండా ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఏడు కోట్ల రూపాయలతో చేపట్టనున్న బస్ డిపో పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని వివరించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని ప్రేమనగర్ వద్ద గిరిజన యూనివర్సిటీ, సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, వైద్య కళాశాల ఉన్న కారణంగా ఎకరం స్థలంలో 45 లక్షల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి మహిళా సంఘాల వారిచే 600 బస్సులను కొనుగోలు చేసి బస్సు యజమానులుగా చేశామని, ములుగులో చేపట్టనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టిన ప్రగతిని ప్రతినెల అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని, రాష్ట్రంలో తాము కుల గణన చేయడంతోనే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగనన చేయడానికి ముందుకు వచ్చిందని, దీనిపై కేంద్ర మంత్రులు రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ములుగు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మంత్రి సీతక్క చొరవ చూపడం అర్శించదగ్గ విషయమని కొనియాడారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు ప్రాంతం ఒకప్పుడు గ్రామీణ ప్రాంతంగా అనంతరం మండల ప్రాంతంగా జిల్లా ప్రాంతంగా ఏర్పడిన అనంతరం ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా ప్రభుత్వం గెజిటెడ్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, ములుగు జిల్లాలో పలు ప్రాంతాలలో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు చేయడానికి నిధులు కేటాయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి నేడు రాష్ట్రంలో బీసీల పాలిట దేవుడు గా మారి 42 శాతం రిజర్వేషన్ సాధించడం గొప్ప విషయమని, జిల్లా కేంద్రాన్ని రోల్ మాడల్ గా తీర్చిదిద్దడానికి రానున్న రోజులలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ములుగు ప్రాంతం పర్యాటక ప్రాంతంగా మారడంతో ఎలాంటి పనులకైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నిధులు కేటాయిస్తున్నారని, మిస్ వరల్డ్ కార్యక్రమంలో భాగంగా సుందరిమణులు రామప్పను సందర్శించనున్న దృశ్య ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. నూతన బస్టాండు నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాల్మన్ రాజ్, డిప్యూటీ ఆర్ ఎం ఓ భాను కిరణ్, ఆర్డీవో వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్, డిపో మేనేజర్లు జ్యోత్స్న, రవి చందర్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో మాటల్లేవు.. మాట్లాడుకోవడాల్లేవ్..

- కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది
- బీసీల జనాభాను తగ్గించి చూపారు
- కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు
- 6 గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోంది
- పాస్ పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం
- రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి
- శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు
- కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే
- ఆ రెండు పార్టీలు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీలు పడుతున్నారు



సమాధానం చెప్పాలి. నిషేధం తొలగించకుండా, తుపాకీతో పట్టుకుని అమాయకులను కాల్చి చంపుతున్నోళ్లతోని చర్చలేంది? గిరిజనుల చేతిలో తుపాకులుండవ్ కదా? వాళ్లు ఎవరినీ చంపరు. వాళ్లు మనుషులను చంపడానికి బాంబులు పెట్టరు. అవన్నీ చేసేది మావోయిస్టులే. ఆ నిషేధిత సంస్థతో ప్రభుత్వం ఎట్లా చర్చలు జరుపుతుంది? కేసీఆర్ ఎప్పుడో ఒకసారి బయటకు వస్తడు. మళ్లా కనబడడు. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి పోటీ పడి నక్సల్స్ గురించి మాట్లాడుతున్నరు. మహాముత్తారంలో ఎస్ఐ భార్య శ్రీమంతం చేసుకునే సమయంలో బాంబులు పెట్టి నక్సల్స్ ఆ ఎస్ఐని చంపేశారు. అప్పుడే కానిస్టేబుల్ ను చంపేశారు. దూరదర్శన్ జర్నలిస్టును చంపేశారు. బీజేపీ నాయకులు సామ జగన్మోహన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, రామన్నగోపన్నలను చంపేశారు. అంతెందుకు మీ కాంగ్రెస్ నాయకులను ఎంతో మంది చంపేశారు. శ్రీపాదరావు వంటి అజాత శత్రువును కూడా నక్సల్స్ చంపేశారు. కేసీఆర్ టీడీపీలో ఉండగా ఆ పార్టీ నాయకులను ఎంతోమందిని చంపేశారు. అప్పుడెందుకు మీరు మాట్లాడలేదు. బాంబులు అమర్చి పోలీసులను తునాతునకలు చేసి నక్సల్స్ చంపుతుంటే రేవంత్ రెడ్డి, కేసీఆర్ సమర్ధిస్తారా?... గిరిజనులను, అమాయక ప్రజలను ఇన్ ఫార్మర్ల పేరుతో కాల్చి చంపుతుంటే సమర్ధిస్తారా? సమాధానం చెప్పాలి. మేం మాత్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదు. తుపాకీ వీడాల్సిందే. పోలీసులకు లొంగిపోవాల్సిందే. వారి వైఖరి మారాల్సిందే. వాళ్లతో చర్చలు జరిపే సందర్భమే రాదు. పాకిస్తాన్ పౌరులను తిరిగి పంపే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు ఆదేశాలిచ్చింది. దేశమంతా ఈ విషయంపై సీరియస్ గా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడం సరికాదు. ఇప్పటికీ చాలా మంది పాస్ పోర్టు, వీసాల్లేకుండా ఇక్కడ నివసిస్తున్నట్లు సమాచారముంది. రోహింగ్యాలు చాలా మంది ఇక్కడే నివసిస్తున్నారు. రోహింగ్యాలపై వైఖరిని తెలియజేయాలి. దీనిని శాంతిభద్రతల సమస్యగా చూడాలే తప్ప మతం కోణంతో, రాజకీయ లబ్ది కోణంతో చూస్తే హైదరాబాద్ టెర్రరిస్టులకు అడ్డాగా మారే ప్రమాదముందనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చి వారం రోజులైంది. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటామని బుకాయిస్తూ వచ్చారు. మరి నివేదిక వచ్చి వారం దాటింది. చర్యలెందుకు తీసుకోవడం లేదు. ఎందుకంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. ప్రజలను మభ్యపెట్టడానికి డ్రామాలాడుతున్నయ్. అవినీతికి పాల్పడ్డ బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ కాపాడుతోంది. 6 గ్యారంటీల వైఫల్యాలపై మాట్లాడకుండా బీఆర్ఎస్ కాంగ్రెస్ ను కాపాడుతోంది. ఇప్పుడు ఆ రెండు పార్టీలు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీలు పడుతూ ప్రజా సమస్యలను, 6 గ్యారంటీలను దారి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నాయి. కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. ఎందుకంటే కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణను పొంతనే ఉండదు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. 52 శాతం జనాభా ఉన్న బీసీలను 46 శాతంగా చూపారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేస్తున్నామని చెప్పి...అందులో నుండి 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు కేటాయించారు. నిజానికి కాంగ్రెస్ బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తానంటోంది. అయినా ఇప్పటికే మోదీ ప్రభుత్వం 27 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోంది. ఇక కాంగ్రెస్ చేసిందేముంది? బీసీల జనాభాను తగ్గించి చూపారు. అందుకే కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు.

# దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

- లారీలు, గన్నీ బ్యాగుల కోరతను నివారించి తడిసిన దాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి
- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి

రామన్నపేట వెలుతురు న్యూస్ మే 4

మండలంలో దాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలును వేగవంతం చేసి రైతుల ఖాతాల్లో, డబ్బులు వెంటనే జమ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.నీర్నెంల గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అనంతరం మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పోసి నెలలు గడుస్తున్నా కొనుగోలు వేగవంతం కాకపోవటంతో,వాతావరణంలో మార్పులు, వర్షాల మూలంగా రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు.పట్టాలు కిరాయికి తేవడంతో ఆర్థిక భారం అవుతుందని అన్నారు.



లారీల కొరత ఉండటంతో అన్లోడింగ్ ఆలస్యమవుతుందన్నారు. లారీలు, గన్నీ బ్యాగుల కొరతను నివారించాలన్నారు.ఎ గ్రేడ్ దాన్యాన్ని కూడా బి గ్రేడ్ దాన్యంగా కొనుగోలు చేయడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. దాన్యం కొనుగోలు చేసిన 48గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు. ఇప్పటికే నీరు లేక పంటలు ఎండిపోయిన మరియు వడగాండ్ల వానతో మరింత నష్టపోయిన్న రైతులు మార్కెట్లో పోసి కాలయాపన చేయడంతో ఆందోళన చెందుతున్నారని వెంటనే అధికార, ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్,జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య, మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, బండ జగన్మోహన్ రెడ్డి, నాగటి అంజయ్య, బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపల్లి లో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ దుర్గా భవాని జాతర మహోత్సవాలు

- పాల్గొన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్...
- మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా..ఏ. చంద్రశేఖర్...



**జహీరాబాద్ వెలుతురు మే 04:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కొహిర్ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన మహిమాన్విత మన్య ప్రజల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ దుర్గా భవాని జాతర మహోత్సవంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా??ఏ. చంద్రశేఖర్ పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు అతిథులను స్వాగతిస్తూ, ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ చైర్మెన్ మాజీ ఇండస్ట్రియల్ చైర్మన్ మహమ్మద్ తన్వీర్, మండల అధ్యక్షులు రామలింగారెడ్డి, హన్మంతరావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లన్న పాటిల్, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, శుక్లవర్ధన్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు అంజయ్య, సాయిలు, దశరథ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బోరించ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

- అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**వెలుతురు నారాయణఖేడ్ మే 04 .**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మనూరు మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన బోరించ నల్ల పోచమ్మను ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. ఏడు వారాల జాతర కొనసాగుతున్న నేపథ్యంలో బోరంచ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని. ఆలయ ప్రధానార్చకులు శ్రీకాంత్ పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, మహా హారతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు, ప్రజలందరూ ఆనందంగా,ఆరోగ్యంగా ఉండేలా కోరుకున్నట్లు తెలిపారు.

# కులగణన వల్ల దేశంలోని ప్రతి కులానికి న్యాయం....

**జహీరాబాద్ వెలుతురు మే 04:**



కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అధ్యక్షతన తీసుకున్న దేశవ్యాప్త కులగణన అనే అంశం వల్ల దేశంలోని ప్రతి కులానికి న్యాయం జరుగుతుందని బీజేపీ న్యాల్కల్ మండల అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్ అన్నారు. దేశవ్యాప్తంగా కుల గణన జరగడం వలన ఏ కులానికి చెందినవారు ఎంత శాతం ఉన్నారని సులభంగా తెలుస్తుందన్నారు. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగబోతోందని అభిప్రాయపడ్డారు. చారిత్రాత్మకమని నిర్ణయం తీసుకున్న భారత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు గారికి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన భీమ లక్ష్మణ ముదిరాజ్



**హైదరాబాద్ వెలుతురు మే 04:**

ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ రావు గారిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు భీమ లక్ష్మణ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా గౌరవ ముఖ్య కార్యదర్శిగా శ్రీ రామకృష్ణ రావు గారు గతంలో అందించిన విశేష సేవలను కొనియాడుతూ, ఆయన చేసిన సేవకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా, ఆయన కొత్తగా ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, రానున్న రోజుల్లో ఆయన సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధికి అన్ని రంగాలలో వేగవంతమైన పురోగతి సాధ్యం కావాలని ఆకాంక్షిస్తూ, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ దుర్గా భవాని జాతర మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు

పాల్గొన్న ఎమ్మెల్యే లు సబితా ఇంద్రారెడ్డి, మాణిక్ రావు, చింత ప్రభాకర్....





**జహీరాబాద్ వెలుతురు మే 04:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం నాగిరెడ్డి పల్లి లో జరుగుతున్న శ్రీ దుర్గా భవాని మాత జాతర ఉత్సవాలకు మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయతో రాష్ట్రం బాగుండాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ లు గుండప్ప, రామకృష్ణ రెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, పాక్స్ చైర్మన్ స్రవంతి అరవింద్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థుల తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేస్తాం

- ఆమ్ ఆద్మీ పార్టి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్







**వెలుతురు, హైదరాబాద్ 04మే :**

స్థానిక ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేస్తామని ఆమ్ ఆద్మీ పార్టి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. స్థానిక సమస్యల పరి ష్కారానికి ఇంటి ఇంటికి ఆమ్ ఆద్మీ పార్టీ పాదయాత్రల పిలుపులో భా గంగా ఆదివారం రామంతపూర్, సాయిచిత్ర కాలనిలో ఉప్పల్ ఏరి య సుధారాణి ఆధ్వర్యంలో పాద యాత్ర నిర్వహించారు. ఈ పాద యాత్ర కార్యక్రమాన్ని ఆమ్ ఆద్మీ పార్టి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ప్రారంభించారు. కాల నిలోని పలు ఇళ్ళలో ని వారిని కలి సి వారి సమస్యలు అడిగి తెలు సుకోవడం జరిగింది. ఈ సందర్భం గా అక్కడ రోడ్డు ప్రక్కన ఉన్న చెత్త, చెట్ల కొమ్మలు పడి ఉండటం గమ నించి జీహెచ్ఎంసీ పోర్టల్ లో ఆన్ లైన్ లో కంప్లైంట్ రిజిస్టర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. ప్ర స్తుతం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభు త్వాలు వ్యవహరిస్తున్న తీరు అంద రు గమనిస్తున్నారు, దేశ, రాష్ట్ర రా జకీయాలలో ప్రత్యామ్నయం అవ సరం ఏర్పడింది అని అన్నారు. బిజె పి దేశ భక్తి, దైవ భక్తీ పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఓట్లను సంపా దించు కొంటోందని, రాష్ట్రంలో గత సంవత్సరం అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్స్ పార్టి బాలారిస్టాలు దాట లేకపోతుందని, తాను చేసిన వా గ్దానాల అమలులో పిల్లి మొగ్గలు వేస్తుందని, కొద్ది కాలంలోనే ప్రజ లకు తాము గెలిపించిన పార్టిపై నమ్మకాలు సన్నగిల్లాయి అని అ న్నారు. ఆమ్ ఆద్మీ పార్టి తెలం గాణా రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదిగే వాతావ రణం నేడు ఆసన్నమైందని, ఆమ్ ఆద్మీ పార్టి ఈ నేపద్యంలో రానున్న స్థానిక ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టి ఒంటరిగా బరిలో నిలుస్తు, గణనీ యమైన సీట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికలలలో తమ పార్టి తరఫున పోటీ చేయడానికి యువతను ఆ హ్వానిస్తున్నామని అందుకై తమ వెబ్ సైటు లో క్యూ ఆర్ కోడ్ ను ఓపెన్ చేసి టిక్కెట్టు కై అప్లయ్ చేసుకోవాలని కోరారు. సుధారాణి, ఉప్పల్ ఏరియా పార్టీ భాద్యులు మాట్లాడుతూ గతంలో రమంత పూర్ చెరువు నిండి ఇండ్లు మునిగి నప్పుడు తాను ప్రభుత్వం తో పో రాడి పైపు లైన్లు వేసిన సంగతి గు ర్తు చేస్తూ మరలా చెరువులో చెత్త వేస్తున్నారని, డ్రైనేజి కలుపు తు న్నారని, గుర్రపు డెక్కలు కూడా పె రుగుతున్నాయని పేర్కొన్నారు. దీనీవల్ల నాలలు మూసుకు పోయి మరల ఇల్లు మునిగి పోయే ప్ర మాదం ఉందని దీనిపై ఎమ్మార్ ఒ , జిహెచ్ఎంసిల దృష్టికి తీసుక వెళ్లి సమస్య తల ఎత్తకుండా చూస్తా మని అన్నారు. చెరువు చుట్టు 70 పైన కుటుంబాలు నివసిస్తున్నయని వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆ కుటుంబాలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు విజయ్ మల్లంగి, డాక్ట ర్ లక్షా నాయుడు,జావీద్ షరీఫ్, రమ్య గౌడ్,అజీమ్ బైగ్,శహబాజ్ , ఎస్ యెన్ రెడ్డి,ఆహాసాన్ అబ్బా స్,రేకేష్ రెడ్డి,మౌనిక గాజుల, షీలా, శ్రీల త,రాకేశ్,కృష్ణ తదితరులు పాల్గొ న్నారు.

# శ్రీరామగిరిలో రామాలయానికి భూమి పూజ..

- అందరు భాగస్వాములు కావాలి: ఎమ్మెల్సీ.





**నెల్లికుదురు వెలుతురు మే 04:**

వారధి నిర్మాణంలో వానరుల తో పాటు ఉడుతలు భాగస్వాములైన తరహాలో శ్రీరామగిరి రామాలయ నిర్మాణం లో నూ గ్రామస్తులందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్రావు అన్నారు.మండలంలోని శ్రీరామగిరి లో రామాలయ నిర్మాణానికి రవీందర్ రావు సంధ్యారాణి దంపతులు ఆదివారం వేదమంత్రోచ్చరణల మధ్య గ్రామస్తులతో కలిసి శంకుస్థాపన,భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకతీతంగా ఆలయాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.నిర్మాణం కోసం కమిటీ వేసుకోవాలన్నారు.వచ్చే శ్రీరామనవమి నాటికి ఆలయం పూర్తిచేసుకుని నభూతో న భవిష్యత్ గా ప్రారంభం చేసుకుందామన్నారు.పునాదిరాయి పడినప్పటినుంచి ప్రారంభోత్సవం వరకు తన పాత్ర,సహకారం ఉంటుందన్నారు.కార్యక్రమంలో వివేకానంద సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొమ్మిడి వినోద్ రెడ్డి,ఆదూరి కళాధర్ రాజు సుభాషిని దంపతులు, బిక్షమాచార్యులు,జ్వాలా నరసింహాచార్యులు సోదరులు,మద్దెల సమ్మయ్య గౌడ్,గొల్లపల్లి యాదగిరి గౌడ్,డొనికెన మల్లయ్య,ఉప్పలయ్య, గుట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ గరీబును ఇందిరమ్మ ఇల్లు ఇవ్వండి..



**నెల్లికుదురు వెలుతురు మే 04:**


ఇల్లు కట్టుకునే స్థోమత లేక కమ్మల గుడిసె పై టార్పాలిన్ షీట్ కప్పి కుటుంబ జీవనం కొనసాగిస్తున్నాను.ఎస్సీ మాదిగ గరీబును.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పేదలకే ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వ పెద్దలు పదే పదే చెప్పినప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు జరగడం లేదంటూ మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన వంగాల రామచంద్రు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఆదివారం ఆయన మీడియాతో తమ గోడును వెళ్ళబోసుకున్నాడు.రెక్కాడితేనే కానీ డొక్కాడని పేదరికంలో ఉన్నందున చేసిన కష్టం తిండికే సరిపోతుందనివాపోయాడు.గుడిసెలో భార్య కూతురు కుమారునితో కలిసి నివసిస్తున్నామన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా తమలాంటి నిరుపేదలకు ఇండ్లు రావడం లో స్థానిక నాయకులు వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తన కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని నాయకులను అధికారులను ఆయన కోరారు

# కఠోరమైన పట్టుదలతో ఏదైనా సాధ్యమని నిరూపించిన మహారుషి భగీరథుడు

జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు మే 04:**

కఠోర తపస్సుతో గంగను ఆకాశం నుంచి భూమి మీదకు తీసుకువచ్చిన మహా రుషి భగీరథ మహర్షి అనీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఆయన జయంతి సందర్భంగా రవీంద్ర భారతిలో జరిగిన జయంతి ఉత్సవాలకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కఠోర శ్రమ, పట్టుదలతో ఎంతటి ఆశయాన్ని అయినా సాధించగలమని నిరూపించిన మహనీయుడు ఆయన అని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు కష్టపడి వారి లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ గౌడ సంఘాల నాయకులు అయిలి వెంకన్న గౌడ్ ఏలుకట్టే విజయకుమార్ పాల్గొన్నారు



# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి పాలాభిషేకం చేసిన నిట్టు శ్రీశైలం



**ఇబ్రహీంపట్నం వెలుతురు మే 04:**

ఆదివారం రోజున ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాచకొండ దండు మైలారంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నిట్టు శ్రీశైలం గారి ఆధ్వర్యంలో జనఘణన తో పాటు కుల ఘణన చేయాలనీ కేంద్ర మంత్రి వర్గం నిర్ణయించటం పట్ల హార్షం వ్యక్తం చేస్తూ! ప్రధాని మోదీ చిత్ర పఠానికి పాలాభిషేకం చేయడం జరిగింది. మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జాతీయా స్థాయిలో కులగనన చేస్తామని ప్రకటించింది. సామాజిక న్యాయం కోసం చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో బిజెపి వీర పట్నం మండల అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి, రాచకొండ మైలారం వ్యవసాయ సహకార సంఘం సభ్యులు నర్ర అయ్యప్ప రెడ్డి, రాచకొండ దండు మైలారం బూత్ అధ్యక్షులు జంగం వెంకట్ రెడ్డి. చింతల కృష్ణ ముదిరాజ్. పొట్ల చెరువు మధు రజక. శ్రీమతి తుంకోజి మమతా చారి. బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు తుంకోజి సాయికుమార్ చారి. బిజెపి సీనియర్ నాయకులు రాసాల సత్తయ్య యాదవ్. చిన్నోజి మల్లికార్జున చారి. ఎలక రాజు నరేష్ రజక. ప్రవీణ్ రెడ్డి. ఎల్క రాజు గణేష్ రజక. కుమార్ అప్ప. గుత్తికొండ ఖలీల్ రావు. ఎలక రాజు అశోక్ రజక. బాల్ చెట్టి మల్లికార్జున్ గౌడ్. ఈదులకంటి శివ గౌడ్. బాల్ చెట్టి యశ్వంత్ గౌడ్. ఈదుల కంటి శ్రవణ్ గౌడ్. కాయల బబ్బిత్ రెడ్డి. భాస్కర్. తదితరులు పాల్గొన్నారు.

# డీఈఈ (డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్) సెట్ పరీక్ష వాయిదా వేయాలి



- జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు మే 04:**

ఈ నెల 25న గణితం, జువాలజీ, చరిత్ర ఇంటర్ ద్వితీయ సంవత్సర సప్లమెంటరీ పరీక్షలు ఉన్నాయని అదే రోజు డీఈఈ పరీక్ష ఉందని దానిని వాయిదా వేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. డీఈఈ సెట్ కు ఇంటర్ విద్యార్హత ఉండాలని అదే రోజు ఇంటర్ పరీక్షలు ఉండడం వల్ల సప్లమెంటరీ ఉత్తీర్ణులై డీఈడీ చదవాలనుకునే వారికి ఒకే రోజు రెండు పరీక్షలు ఉండడం వల్ల ఇబ్బందికర పరిస్థితి ఉన్నందున డీఈఈ పరీక్ష వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి.

# హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పల్సా నాగరాజు గౌడ్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన రఘు గౌడ్ బొంగు



**హయత్ నగర్ వెలుతురు మే 04:**

హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సిఐ) పల్సా నాగరాజు గౌడ్ గారికి శుభాకాంక్షలు తెలియచేస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంగం అధ్యక్షులు బొంగు రఘు గౌడ్ కార్యక్రమములో బీజేపీ రాష్ట్ర నాయకులు కుంటూరు వెంకటేష్ గౌడ్ గారు ప్రధాన కార్యదర్శి అనంతల వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు నేలపట్ల యాదగిరి గౌడ్, రాష్ట్ర సంగం అధ్యక్షులు అంబాల మల్లేష్ గౌడ్ బీజేపీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్, పల్లే గణేష్ గౌడ్, బోడ వెంకటరమణ గౌడ్ సంపత గౌడ్, బీజేపీ నాయకులు ఎల్లారెడ్డి, కార్యక్రమములో పాల్గొని శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగినది.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ సమావేశం

- ప్రభుత్వ ఉద్యోగుల ఆందోళన

**హైదరాబాద్ వెలుతురు మే 04:**




ఉద్యోగ సంఘాల రాష్ట్ర జేఏసీ చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ గారి పిలుపు మేరకు హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉద్యోగ సదస్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తరఫున జేఏసీ భాగస్వామ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, మరియు పెన్షనర్ల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ప్రతినిధులు పాల్గొన్నారు. వారిలో చైర్మన్ శ్రీ బి. రవి ప్రకాష్ (TNGOS, MM జిల్లా), సెక్రటరీ జనరల్ శ్రీ జి. వినోద్ కుమార్ (TGOs, MM జిల్లా), అడిషనల్ సెక్రటరీ జనరల్ దశ్రీ వై. రామేశ్వర్ గౌడ్ (PRTUTS, MM జిల్లా), డిప్యూటీ సెక్రటరీ శ్రీ బి. భరత్ కుమార్ (TNGOS, MM జిల్లా), కో-చైర్మన్ శ్రీ బి. వెంకటేశ్వర్లు (STUTS, MM జిల్లా), పబ్లిసిటీ సెక్రటరీ శ్రీ డి. రవీందర్ (TGOs, MM జిల్లా), సెక్రటరీ శ్రీ ఎం. శ్రీనివాస్ (TNGOS, MM జిల్లా), కుత్బుద్దీన్ తదితరులు ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని చూపుతూ, వాటిని పరిష్కరించకపోవడంతో ఆగ్రహానికి గురైనారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఒక కీలక ప్రకటన చేసింది. ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, మే 9, 2025 నుంచి ఉద్యోగుల ఆందోళనలు మరింత తీవ్రమవుతాయని హెచ్చరించింది. ఆ రోజు నుంచి ప్రత్యక్ష ఆందోళనలు మరింత ఉద్ధృతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వం తమ న్యాయ పరమైన డిమాండ్లను తీవ్రంగా పరిగణనలోకి తీసుకుని, సత్వరమే సమస్యలను పరిష్కరించాలని జేఏసీ డిమాండ్ చేసింది. లేనట్లయితే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ఆందోళనలకు దిగే అవకాశం ఉందని వారు తెలిపారు.

# ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గం

- ఇరిగేషన్ కి అత్యధిక నిధులు కేటాయించి మునుగోడు నియోజకవర్గానికి న్యాయం చేయాలి
- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మిర్యాలగూడ వెలుతురు మే 04:**




నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణం ఎస్పీ కన్వెన్షన్ హాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో నియోజకవర్గాల వారిగా సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి కామెంట్స్....

గత పది సంవత్సరాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లా లో నీటి పారుదల ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయి...

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా డిండి ఎత్తిపోతల



పథకంలో మునుగోడు దేవరకొండ నియోజకవర్గం లోని మూడున్నర లక్షల ఆయకట్టుకు నీరు ఇచ్చే ప్రాజెక్టులకు గత ప్రభుత్వాలు ఎక్కడినుండి నీటి తీసుకురావాలనేది నిర్ణయించలేదు

కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏదుల రిజర్వాయర్ నుండి డైరెక్ట్ గా నీటిని తీసుకునే విధంగా నిధులు మంజూరు చేసి టెండర్లను పిలిచి పనులను మొదలుపెట్టినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు

మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపూర్ చౌటుప్పల్ మండలాలకు నీటి లభ్యత వనరులు లేవు

నారాయణపూర్ చౌటుప్పల్ మండలాలకు శివన్నగూడెం రిజర్వాయర్ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా నీరివ్వాలని కోరుతున్నాను బ్రాహ్మణవెళ్ళేంల ప్రాజెక్టు ద్వారా మునుగోడు మండలంలోని కిస్టాపురం వరకు లెఫ్ట్ మెయిన్ కెనాల్ ని విస్తరించి మునుగోడు మండలంలోని అన్ని చెరువులను నింపే విధంగా నీటిని అందించాలని కోరుతున్నాను

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 501 ట్యాంకులు ఉన్నాయి, ఆ గొలుసుగట్టు చెరువులకు ఫీడర్ చానల్స్ సరిగా లేవు, చెరువుల్లో పూడిక నిండిపోయింది

111 రోడ్లు కేటాయించి మునుగోడు నియోజకవర్గంలో ఉన్న చెరువులను పునరుద్ధరించాలి

ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గం

ఈ ప్రాంతం పై ప్రత్యేక శ్రద్ధ చూపించి ఎక్కువ నిధులు కేటాయించి మునుగోడు నియోజకవర్గానికి న్యాయం చేయాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారిని కోరుతున్నా..

# హుస్నాబాద్ బస్ స్టేషన్ లో ఆకస్మిక పర్యటన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

- ప్రయాణికులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్
- ఆర్టీసీ కండక్టర్ ,డ్రైవర్ ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు..
- వారి సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని సమస్యల పరిష్కారం కోసం చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్
- మీ సమస్యలపై ఎప్పుడైనా నాతో మాట్లాడవచ్చు
- మంత్రి పొన్నం ప్రభాకర్




**హుస్నాబాద్ వెలుతురు మే 04:**

ఆర్టీసీ సంస్థ పరిరక్షణ ,కార్మికుల సంక్షేమం ,ప్రయాణికుల సౌకర్యం మూడింటి పై ప్రధాన్యత ఇస్తున్నాం ఆర్టీసీ మా కుటుంబం.. కుటుంబ పెద్దగా సమస్య పరిష్కారం చేసుకుంటాం.. సమస్య పరిష్కారానికి మా తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి ఆర్టీసీ ఉద్యోగులు కూడా మేము చర్చలకు



సిద్ధం అన్నారు.. ఈనెల 5,6 తేదీల్లో హైదరాబాద్ లోనే ఉంటా ఆర్టీసీ ఉద్యోగులు ఎవరైనా, ఎప్పుడైనా కలవచ్చు మీ సమస్యల పై చర్చించవచ్చు ప్రజా పాలన రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రవాణా వ్యవస్థ బాగుండాలని కొత్త బస్సులు కొనుగోలు చేశాం , నియామకాలు చేపట్టాం , బాండ్స్ ఇచ్చాం,కారుణ్య నియామకాలు చేపట్టాం, డా లు ఇచ్చాం.. గత 10 సంవత్సరాలుగా నిర్వీర్యం ఐపోయి ,సమ్మెతో అనేక మంది చనిపోయినా పట్టించుకోకుండా ఒక్క ఆర్టీసీ బస్సు కొనుగోలు చేయకుండా ,ఒక్క నియామకం చేయకుండా ఆర్టీసీ వ్యవస్థను నిర్వీర్యం చేశారు.. ఇప్పుడు ఆర్టీసీ సమ్మె చేస్తామని చెప్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు ఇది ప్రజా పాలన ప్రభుత్వం మీరు మా మంత్రి గారిని ఎప్పుడైనా కలిసి చర్చించి సమస్య పరిష్కారం చేయవచ్చు అని చెప్పారు..

ఆర్టీసీ లాభాల బాట పోతున్న సందర్భంలో పాత అప్పులు పాత పీఎఫ్,ccs బకాయిలు తగ్గిస్తూ రిటైర్మెంట్ రోజు వారి నిధులు వాళ్ళకి ఇచ్చే ప్రయత్నం జరుగుతుందిదఆర్టీసీ వాళ్లు ఎవరు వచ్చిన చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం ఆర్టీసీ ఇప్పుడిప్పుడే ముందుకు వెళుతుండడంతో సమ్మె చేస్తే మూలిగే నక్క పై తాటి పండు పడిన విధంగా చేయవద్దు.. కష్టాల నుండి ఆర్టీసీ బయటపడుతుంది. ఇప్పుడిప్పుడే మన సమస్యలు తొలగుతాయి.. ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్న ఆర్టీసీ మనది మన సంస్థను మనమే కాపాడుకోవాలి మీరు ఎప్పుడు వచ్చిన నేను చర్చలు సిద్ధంగా ఉన్నాం తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 9 నుండి మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందిస్తున్నాం బస్సు సౌకర్యం అక్క చెల్లెళ్ళకు ఎంతగానో ఉపయోగపడుతుంది మహిళలు అంత సంతోషాన్ని వ్యక్తం చేశారు ఆర్టీసీ లో మహిళలు వారి సమస్యలు నా దృష్టికి తీసుకొచ్చారు బస్ స్టేషన్ లో ఉన్న ప్రయాణికులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న మహాలక్ష్మి ఆర్టీసీ ఉచిత ప్రయాణంపై మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.. వారి





సమస్యలను అడిగి తెలుసుకున్నారు బస్ స్టేషన్ లో ఉన్న షాపు యజమానులతో మాట్లాడారు.. వారి వ్యాపార ఆర్థిక వివరాలు అడిగి తెలుసుకున్నారు

# పోలీస్ స్టేషన్ లోనే ఓ దళిత జర్నలిస్టుపై మొబైల్ మెకానిక్ దాడి పట్టించుకోని ఎస్ఐ, పోలీసులు,

## నాగర్ కర్నూల్ జిల్లాలో ఘటన జర్నలిస్ట్ పై దాడిని ఖండించిన నాగర్ కర్నూలు జిల్లా దళిత జర్నలిస్టు ఫోరం

**నాగర్ కర్నూల్ జిల్లా వెలుతురు న్యూస్ మే 04:**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ దగ్గర దళిత జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు గంధం అంతయ్య మాట్లాడుతూ గత శుక్రవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఒక పంచాయతీ విషయంలో J5 న్యూస్ రిపోర్టర్ జెట్టి తిరుపతయ్య ఓ పంచాయతీ విషయంలో నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ కు తన మిత్రుడు ఫోన్ చేసి పిలవగా మాట్లాడడానికి వెళ్ళాడు.. సదర్ వ్యక్తితో ఏమైందని విషయం తెలుసుకుంటున్న సమయంలో ఆయనపై అసభ్య పదజాలంతో మాల లంజాకొడకా నువ్వు రిపోర్టర్ వైతే నన్నేం పీకుతావ్ రా అంటూ అనరాని మాటలు అంటూ జర్నలిస్టు వృత్తిని అవమానించిన మొబైల్ మెకానిక్ అయిన మోహినుద్దీన్ అనబడే వ్యక్తి దాడి చేయడం జరిగింది. ఇట్టి విషయంపై నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ లో కంప్లీట్ చేయగా నాగర్ కర్నూల్ ఎస్సై గోవర్ధన్ ఘటన జరిగి మూడు రోజులైనా ఆ వ్యక్తిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకో లేదు.. అప్పుడు రా ఇప్పుడు రా అంటూ పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుకుంటున్నాడు... ఓ జర్నలిస్టుకే పోలీస్ స్టేషన్లో న్యాయం జరగడం లేదంటే ఈ పోలీసు వ్యవస్థ సామాన్య ప్రజానీకానికి ఏ న్యాయం చేస్తారని దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు అందం అంతయ్య విమర్శించారు. ఈ విషయంపై ఎస్సై స్పందించి సదర్ వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జర్నలిస్టు ల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ దగ్గర ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవుట శ్రీనివాసులు రాష్ట్ర ఉపాధ్యక్షులు జయశంకర్ రాష్ట్ర కార్యదర్శి పరశురాం తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు బి.ఎం.పి పార్టీ పార్లమెంటు ఇంచార్జి గద్దం విజయ్ తదితరులు పాల్గొన్నారు

# పదర మండల బిజెపి అధ్యక్షునికి సన్మానం



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ మే 04:**

పదరా మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పదర మండల నూతన అధ్యక్షుడిగా నీలం రవి ని రాష్ట్ర జిల్లా పార్టీ పదరా మండల అధ్యక్షునిగా నియమించిన సందర్భంగా వారికి భారతీయ జనతా పార్టీ నాయకులు కలిసి సన్మానం చేయడం జరిగింది. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా అంచలంచలుగా ఎదుగుతూ మండల అధ్యక్షునిగా నియమించడం శుభ పరిణామం నమ్మిన సిద్ధాంతం కోసం దేశం కోసం ధర్మం కోసం అహర్నిశలు పార్టీ కోసం శ్రమిస్తున్న యువకిశోరం రాబోయే రోజుల్లో పదర మండలంలో ప్రతి బూతులో సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసి ప్రజల కోసం ఉద్యమాలు చేసి ప్రజా పోరాటంలో పాల్గొనాలని అన్నారు కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కొయ్యల మల్లేష్ బిజెపి నాయకులు గోడ్డటి రాము యాదవ్ మేకుటి శీను యాదవ్ కాట్రాజ్ ఆంజనేయులు పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# యావత్ దేశమంతా గల్లా ఎగరేసుకునేలా మోదీ చర్యలుండబోతున్నాయ్

- అతి త్వరలో యావత్ ప్రపంచం మోదీ తెగువ, పట్టుదలను చూడబోతోంది
- పెహల్ గాం ఘటనతో దేశ ప్రజలంతా ఆవేశంతో రగిలిపోతున్నారు
- హిందువుల సత్తా చాటేలా ఈనెల 22న కరీంనగర్ "హిందూ ఏక్తా యాత్ర"
- తెలంగాణవ్యాప్తంగా జరగబోయే ఏక్తా యాత్రలకు స్ఫూర్తిగా నిలుద్దాం
- లక్ష మందితో కరీంనగర్ లో హిందు ఏక్తా యాత్ర నిర్వహిస్తాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- కరీంనగర్ లో బీజేపీ నాయకులతో కలిసి 'హిందూ ఏక్తా యాత్ర' సన్నాహక సమావేశం నిర్వహించిన బండి సంజయ్





**కరీంనగర్ వెలుతురు మే 04:**

పెహల్ గాం" ఘటనతో దేశ ప్రజలంతా ఆవేశంతో రగిలిపోతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ నేపథ్యంలో యావత్ దేశ ప్రజలంతా గల్లా ఎగరేసుకునేలా మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోబోతోందని చెప్పారు. ఉగ్రవాదంపై పోరు విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఉన్న కమిట్ మెంట్, తెగువ, ధైర్య సాహసాలు అతి త్వరలోనే యావత్ ప్రపంచం చూడబోతోందన్నారు. ప్రస్తుతం దేశంలోని ప్రజలంతా ఐక్యత చాటాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అందులో భాగంగా హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 22న కరీంనగర్ లో కనీవినీ ఎరగని రీతిలో 'హిందూ ఏక్తా యాత్ర'ను నిర్వహించబోతున్నామని ప్రకటించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి ఒక్క హిందువు ఈ యాత్రకు తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణవ్యాప్తంగా భవిష్యత్తులో జరగబోయే హిందూ ఏక్తా యాత్రలకు కరీంనగర్ స్ఫూర్తిగా నిలవబోతోందన్నారు. ఆదివారం రోజున కరీంనగర్ రేకుర్తిలోని మహాలక్ష్మీ గార్డెన్ లో హిందూ ఏక్తా యాత్ర ఏర్పాట్లపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బండి సంజయ్ తోపాటు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, నగర మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన వందలాది మంది బీజేపీ నాయకులను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు. అందులోని ముఖ్యాంశాలు.... ప్రతి ఏటా కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర కోసం ప్రపంచంలోని హిందువులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. విదేశాల్లో ఉండే హిందువులు సైతం ఆరోజు యాత్రలో పాల్గొని హిందువుల ఐక్యతను చాటి చెబుతారు. హిందూ ఏక్తా యాత్ర తరువాత కరీంనగర్ లో చాలా మేరకు బలవంతపు మతమార్పిడులు, లవ్ జిహాదీలు ఆగిపోయాయి. అయితే పెహల్ గాంలో ఉగ్రవాదుల జరిపిన ఉన్మాద చర్యలతో యావత్ ప్రజలు, హిందూ సమాజం ఆవేశంతో రగిలిపోతోంది. ఎప్పుడెప్పుడు పాకిస్తాన్ పైన ప్రతీకార చర్యలు తీసుకుంటారా? అని ఆలోచిస్తున్నారు. కానీ ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. ఒక దేశంతో యుద్ధం చేయాలంటే అనేక పర్యవసానాలు ఎదురవుతాయి. అన్నీ బేరీజు వేసుకున్న తరువాతే ఈ విషయంలో ముందుకు వెళ్లాలి. ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ అదే పనిలో ఉన్నారు. కానీ ఒక్కటి మాత్రం నిజం. యావత్ దేశ ప్రజలంతా సగర్వంగా గల్లా ఎగిరేసుకునేలా మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోబోతోంది. అంతేకాదు, ఉగ్రవాదంపై పోరు విషయంలో మోదీ తెగువ, పట్టుదల, పోరాట పటిమను కూడా యావత్ ప్రపంచానికి తెలిసిరాబోతోంది. దేశంలోకి ఉగ్రవాదులు చొరబడి బాంబు పేలుళ్లు, కాల్పులకు పాల్పడుతున్నారనే ఇక్కడున్న కొంత మంది సహకారం ఉంటేనే సాధ్యమైతుంది. లుంబినీ పార్క్, దిల్ సుఖ్ నగర్, గోకుల్ చాట్ బాంబు పేలుళ్లకు ఉగ్రవాదులు పాల్పడ్డారంటే ఇక్కడున్న కొందరు



సహకరించడంవల్లే జరిగింది. జగిత్యాల, కోరుట్ల పీఎఫ్ఐకి అడ్డాగా మారాయి. బహిరంగంగా పీఎఫ్ఐ కార్డులుతో ర్యాలీలు నిర్వహించినా కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు కనీసం కేసులు కూడా పెట్టలేదు. ఈ తరుణంలో జరగబోయే హిందూ ఏక్తా యాత్ర సందర్భంగా హిందువులంతా హాజరై ఐక్యతను ప్రదర్శించి సత్తాను చాటాల్సిన సమయం ఆసన్నమైంది. ఉగ్రవాదుల, దేశద్రోహుల వెన్నులో వణుకుపుట్టేలా కరీంనగర్ లో ఈనెల 22న కనీవినీ ఎరగని రీతిలో హిందూ ఏక్తా యాత్రను నిర్వహించబోతున్నాం. ఒక్క కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనే లక్ష మందికి తక్కువ కాకుండా హిందువులంతా హాజరవుతారని అంచనా వేస్తున్నాం. హిందువులంతా ఈ యాత్రకు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలింగ్ బూత్ ల వారీగా సమావేశాలు నిర్వహించి ప్రతి ఒక్కరూ ఈ యాత్రకు తరలివచ్చేలా చూడాలని కోరుతున్నా. జీహెచ్ఎంసీ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ లో హిందువులంతా ఏకమయ్యారని, దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్పొరేటర్లలో వణుకు మొదలైంది. ఈనెల 22న కరీంనగర్ లో నిర్వహించబోయే ఏక్తా యాత్రతో తెలంగాణ వ్యాప్తంగా హిందువులంతా ఏకమై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పడం ఖాయం.

# మోదీ చేతుల మీదుగా అమరావతి పనుల పునఃప్రారంభానికి కారణం ఇదే: చంద్రబాబు

- టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- అమరావతి పునఃప్రారంభ కార్యక్రమ విజయంపై కార్యకర్తలకు అభినందనలు
- మే 18 నాటికి కమిటీలు పూర్తి చేయాలని నిర్ణయం
- కడపలో మే 27-29 మహానాడు
- ప్రభుత్వ కార్యక్రమాలపై వైసీపీ విమర్శలను తిప్పికొట్టాలని శ్రేణులకు దిశానిర్దేశం





**హైదరాబాద్, మే 4, ( వెలుతురు)**

తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమం విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమ విజయం కోసం కృషి చేసిన పార్టీ కార్యకర్తలు, నేతలందరినీ ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న ఈ సభ.. గతంలో జరిగిన అన్ని సభలను మించి విజయవంతమైందని, ఈ కార్యక్రమంతో దేశం, ప్రపంచం దృష్టి మరోసారి అమరావతిపై కేంద్రీకృతమైందని చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీని పిలవడానికి కారణం ఇదేనని వెల్లడించారు. "అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమం చాలా బాగా జరిగింది. సభ విజయవంతానికి కృషి చేసిన కార్యకర్తలు, నేతలందరినీ అభినందిస్తున్నా. రాష్ట్రానికి గతంలో ప్రధాని నరేంద్రమోదీ వచ్చినప్పటికీ ఈసారి అన్నింటినీ మరిపించేలా ఈ సభ జరిగింది. రాజధాని పనుల పునఃప్రారంభం కార్యక్రమంతో దేశం, ప్రపంచం దృష్టి అమరావతిపై మళ్లింది. అమరావతి ఆవశ్యకతను తెలియజేసేందుకు, పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రధాని చేతుల మీదుగా పునఃప్రారంభం చేశాం. వికసిత్ భారత్ 2047కు అమరావతి బలమైన పునాదిగా మారుతుందని ప్రధాని అన్నారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం ఇక ఇబ్బందులు లేకుండా ముందుకెళుతుంది. 5 కోట్ల మంది ప్రజల ఆత్మగౌరవానికి అమరావతి ప్రతీక. యువతకు అవకాశాలు, ఉద్యోగాలు కల్పించే విశ్వనగరంగా అమరావతి రూపుదిద్దుకుంటుంది. ఎన్నికల సమయంలో రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేస్తామని ప్రధాని మోదీ, నేను, పవన్ కళ్యాణ్ చెప్పాం. చెప్పినట్లుగానే అధికారంలోకి వచ్చాక గతి తప్పిన రాష్ట్రాన్ని గాడినపెట్టాం. పోలవరానికి నిధులు రాబట్టి 2027 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో పని చేస్తున్నాం. మూతబడే స్థితిలో ఉన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు ఊపిరిపోసి రూ.11,400 కోట్లు కేంద్రం నిధులు కేటాయించేలా చేసుకున్నాం. ఉత్తరాంధ్ర వాసుల కల అయిన రైల్వేజోన్ సాధించాం. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నాం. ప్రతినెలా 1వ తేదీనే పేదలకు పింఛను ఇస్తున్నాం. 16,347 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశాం. దీపం2 కింద కోటి మందికిపైగా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పాఠశాలల ప్రారంభానికి ముందే తల్లికి వందనం కింద చదువుకునే పిల్లలకు రూ.15 వేలు అందిస్తాం. కూటమి అధికారంలోకి వచ్చి జూన్ 12 నాటికి ఏడాది పూర్తవుతుంది. ప్రభుత్వం చేపడుతున్న కారక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. అధికశాతం కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, కోపరేటివ్, ఏఎంసీ ఛైర్మన్‌ల నామినేటెడ్ పదవులను భర్తీ చేశాం. మిగిలినవి కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. సామాజిక న్యాయం పాటించి పదవులకు ఎంపిక చేస్తున్నాం. పార్టీ సంస్థాగత ఎన్నికలు కూడా నిర్వహించుకుంటున్నాం. రాష్ట్ర కమిటీలు మినహా అన్ని కమిటీలు మే 18 నాటికి పూర్తి చేయాలి. ఈ సారి మహానాడును కడపలో మే 27, 28, 29 తేదీల్లో నిర్వహించుకుంటున్నాం. మహానాడు తర్వాత రాష్ట్ర కమిటీ పూర్తి చేస్తాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పార్టీ సభ్యత్వాలు నమోదయ్యాయి. సభ్యత్వం తీసుకున్న వారికి కార్డులు కూడా వీలైనంత త్వరగా పంపిణీ చేయాలి. ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలి. కార్యకర్తల, ప్రజల అభిప్రాయాల మేరకు నాయకులు పని చేయాలి. గుజరాత్ మోడల్ ఏపీలోనూ అమలవ్వాలి. సుస్థిర ప్రభుత్వం ఉండటంతో గుజరాత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేపట్టినా వైసీపీ చౌకబారు విమర్శలు చేస్తోంది... తిప్పికొట్టండి. ప్రభుత్వానికి ఇచ్చినంత ప్రాధాన్యతే పార్టీకి కూడా ఇస్తున్నా. ఏడాది పాలనలోనే స్పష్టమైన మార్పులు చూపించి ప్రజలకు నమ్మకాన్ని కలిగించాం" అని చంద్రబాబు వివరించారు.

## తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ గిరిజా ప్రియదర్శిని కన్నుమూత

కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఆమె వయసు 61 సంవత్సరాలు. జస్టిస్ ప్రియదర్శిని భౌతికకాయాన్ని హఫీజ్‌పేటలోని ఆమె నివాసంలో ఉంచారు. అంత్యక్రియలు సోమవారం నాడు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జస్టిస్ ప్రియదర్శిని మృతి పట్ల హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. 1995లో న్యాయవాదిగా తన వృత్తిని ప్రారంభించిన జస్టిస్ ప్రియదర్శిని, విశాఖపట్నంలో సివిల్, క్రిమినల్, లేబర్ లా, వైవాహిక వివాదాలకు సంబంధించిన కేసులను వాదించారు. 2008 నవంబర్‌లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా జిల్లా జడ్జిగా ఎంపికై న్యాయ సేవలో చేరారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో అదనపు జిల్లా జడ్జిగా సేవలందించారు. అనంతరం పదోన్నతి పొంది, 2022 మార్చి 24న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. సీనియారిటీ ప్రకారం ఆమె 16వ స్థానంలో ఉన్నారు. వచ్చే ఏడాది ఆమె పదవీ విరమణ చేయాల్సి ఉంది. విశాఖపట్నం ఎన్‌బీఎం లా కాలేజీ నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందిన ఆమె, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి లేబర్ అండ్ ఇండస్ట్రియల్ లాలో ఎల్‌ఎల్‌ఎం పూర్తి చేశారు. అంతకుముందు సోషియాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్‌లలో మాస్టర్స్ డిగ్రీలు కూడా పొందారు. ఆమె తండ్రి మాతురి అప్పారావు వాణిజ్య పన్నుల శాఖ అధికారిగా పనిచేశారు.

జస్టిస్ ప్రియదర్శినికి భర్త డాక్టర్ కె. విజయ్ కుమార్, ఇద్దరు కుమారులు నిఖిల్, అఖిల్ ఉన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 4**

మండలంలోని శోభనాద్రి పురం ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలో 1999-2005 ఏడోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి హెడ్మాస్టర్ పద్మయ్య, యాదగిరి, వీరయ్య,పవన్ కుమార్, నిర్మల, హేమలత,జేబున్నిస బేగంలను ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.

## ఎమ్మెల్యే వీరేశం నూతన గృహ ప్రవేశం

- ఎమ్మెల్యేకు సన్మానం.



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 4**

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నల్గొండ జిల్లా, నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెంలో తన నూతన గృహప్రవేశం సందర్భంగా, రామన్నపేట మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన దేవిరెడ్డి సత్తిరెడ్డి విశ్వంభర పత్రికా ప్రతినిధి, వెల్లంకి గ్రామానికి చెందిన పోలు వెంకట్ రెడ్డి లు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## సిటిజన్ కానిస్టేబుల్స్...



**హైదరాబాద్, మే 4, ( వెలుతురు)**

రాంగ్‌రూట్‌లో వెళ్తే ట్రాఫిక్ పోలీస్ ఫోటో కొట్టి ఫైన్ వేయడం మనకు తెలిసిన విషయమే. అయితే ఎక్కడైనా ట్రాఫిక్ పోలీస్ లేదని తెలిస్తే మాత్రం వాహనదారులు మొత్తం ఇష్టం వచ్చినట్లు వెళ్తూ ఉంటారు. రాంగ్ రూట్‌లో వెళ్లి ప్రమాదాలకు కారణమైన వారిని మనం నిత్యం చూస్తూనే ఉంటాం. అందుకే ఇప్పుడు ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్ తీసుకువచ్చారు. రాంగ్ రూట్‌లో వెళ్తున్న వాహనదారులను ఎవరైనా ఫోటో తీసి పంపిస్తే.. అలాంటి వారికి జరిమానాలు వేసే నిర్ణయం తాజాగా అమల్లోకి వచ్చింది.హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ వాహనాలు పెరిగిపోతూనే ఉన్నాయి. అదే సమయంలో ట్రాఫిక్ కూడా నిత్యం పెరుగుతూనే ఉంది. ఇక ట్రాఫిక్ ఉల్లంఘించి వెళ్లే వాహనదారుల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. దీంతో ఎక్కడికక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోవైపు.. అందులో రాంగ్ రూట్ కారణంగా జరిగే ప్రమాదాలు, మరణాల సంఖ్య ఎక్కువగా ఉండటం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు.. రాంగ్ రూట్‌లో వెళ్లే వాహనదారుల భరతం పట్టేందుకు సిద్ధం అయ్యారు. ఎవరైనా రాంగ్ రూట్‌లో వెళ్తే వారికి జేబులు చిల్లులు పడేలా ఫైన్లు వేస్తున్నారు. అయితే ఇదంతా ట్రాఫిక్ పోలీసులు ఉండే జంక్షన్ల మాత్రమే ఇప్పటివరకు ఉండేది. కానీ ఇక నుంచి సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇలాంటి రాంగ్ రూట్ డ్రైవింగ్ లేకుండా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.ఇందులో భాగంగానే ట్రాఫిక్ పోలీస్ లేని ప్రాంతాల్లో రాంగ్‌రూట్‌లో వెళ్లే వాహనదారుల ఫోటోలు తీసే అధికారాన్ని సాధారణ ప్రజలకు, వాహనదారులకు కల్పించారు. ఎవరైనా రాంగ్ రూట్‌లో వెళ్లినట్లు గమనిస్తే.. వారి వాహనం ఫోటో తీసి తమకు పంపిస్తే.. అలాంటి వారికి ఫైన్లు విధిస్తామని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొత్త రూల్ తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ఆసక్తికరమైన ట్వీట్ పెట్టారు. ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించి రాంగ్‌రూట్‌లో వెళ్లే వాహనాల ఫోటోలు, వీడియోలు తీసి పంపాలని విజ్ఞప్తి చేశారు. అలాంటి ఫోటోలు వీడియోలను తమ వాట్సాప్ నెంబర్ 9490617346కు పంపించాలని.. వాటితోపాటు ఆ వాహనం లొకేషన్, టైమ్, డేట్ వంటి పూర్తి వివరాలను పంపించాలని ట్వీట్‌లో సూచించారు.పంపిన వివరాలను సేకరించి.. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించి.. రాంగ్ రూట్‌లో వెళ్లిన వాహనదారులకు జరిమానాలు విధించి.. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ముక్కుపిండి వసూలు చేయనున్నారు. మే 1వ తేదీ నుంచే ఈ కొత్త నిబంధన అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. రాంగ్ రూట్‌లో వాహనదారులు ప్రయాణాలు చేయకుండా ఉండేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తీసుకువచ్చిన ఈ రూల్‌కు సంబంధించిన ట్వీట్‌కు నెటిజన్లు మద్దతు తెలుపుతూ రీట్వీట్లు, కామెంట్లు చేస్తున్నారు.